నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

కవుల డైరెక్టరీకి వివరాలు పంపండి

మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆత్మీయ కవి మిత్రుల వివరాలతో ఒక డైరెక్టరీని ప్రచురించాలని తెలంగాణ సాహితి సంకల్పించిందని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఖాజా మైనోద్దీన్, కొప్పోలు యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా కవుల సౌకర్యార్థం ఈ డైరెక్టరీని ప్రచురించాలని నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఇందుకోసము ఉమ్మడి జిల్లాలోని తెలుగు,ఉర్దూ కవులందరూ తమ పేరు, ఊరు, తల్లిదండ్రుల పేర్లు,పుట్టిన తేదీ,వృత్తి, విద్యార్హతలు, చిరునామా, ఈమెయిల్అడ్రస్,సెల్ నెంబరు, కవిత్వం రాయడం ప్రారంభించిన తేదీ, వారి ఉత్తమమైన మూడు ముద్రిత రచనల పేర్లు, వారు పొందిన మూడు ఉత్తమమైన పురస్కారాలు బిరుదుల పేర్లతో పాటు ఒక ఫోటో జత చేసి పంపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కవుల వివరాలు కొప్పోలు యాదయ్య ఇంటి నెంబర్ 8-55 మర్లు, మహబూబ్ నగర్, 509001, అడ్రసుకు పంపించాలని లేదా ఎండీ ఖాజా మైనద్దీన్ 9396626276, కొప్పోలు యాదయ్య 9494273703, ప్రమోద్ కుమార్ 9603387135 వాట్సప్ నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

ఉపాధి కూలీగా మారిన.. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి



హన్వాడ : మండలంలోని విమోక్షం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి పారపలుగు పట్టి ఉపాధి కూలీలను ఆశ్చర్యపరిచారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీఆర్ఎస్ తోనే సమ స్యలు పరిష్కారమవుతాయని కూలీలతో మాట్లాడారు. ఒండు మట్టి ట్రాక్టర్లు తోలుతూ అందరిని సంతోష పెట్టారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

తెలంగాణ బహుజన వాదం.. బహుజనీకరించబడాలి



- దేశానికి ప్రధాన శత్రువు బీజేపీ
- రాజ్యాంగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చనివ్వబోం
- కారల్ మార్క్స్ చెప్పినట్లుగా వర్గం కోసం పనిచేస్తా
- ప్రపంచ చరిత్రలో నాగర్‌కర్నూల్‌ను అగ్ర భాగాన నిలబెడతా
- నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ వాదం.. బహుజన వాదం రెండు కలయికతో బహుజనీకరణ జరిగి సమస్యల పరిష్కారం కోసం మార్గం సుగమం అవుతుందని, ఈ దేశానికి ప్రధాన శత్రువు బీజేపీ అని. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఎట్టి పరిస్థితిలోనూ మార్చ నివ్వ బోమని, కమ్యూనిస్టు సిద్ధాంతకర్త ప్రపంచం మేధావి చెప్పినట్లు నేను వర్గం కోసం పనిచేస్తా.. ప్రపంచ పటంలో నాగర్ కర్నూల్ అగ్ర భాగాన నిలబెడతానని నాగర్కర్నూల్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన నవ తెలంగాణ ప్రతినిధి బృందంతో ఇష్టా గోష్టి గా మాట్లాడారు.

నవ : ఉన్నత ఉద్యోగాన్ని వదిలి రాజకీయాలలోకి ఎందుకు రావాలనిపించింది..?

ఆర్ ఎస్ పీ : ఐపీఎస్‌గా ఉండి గురుకులాల ప్రధాన కార్యదర్శి గా పనిచేశాను. బడుగు బలహీన వర్గాల వారికి మరింత విస్తృతంగా అభివృద్ధి చేయడానికి అధికారం ఉండాల్సిన అవసరం ఉందని గుర్తించా. ముఖ్యంగా అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో నేడు ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. మోడీ విధానాలతో రాజ్యాంగానికి పెను ముప్పు వాటిల్లనుంది. మతతత్వ ప్రభుత్వాన్ని కూల్చి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించా. అందుకే ఇంకా సర్వీస్ ఉన్నప్పటికీ రాజీనామా చేసి రాజ కీయ పార్టీలో చేరా. మొదట బీఎస్పీలో చేరినప్పటికీ విధాన నిర్ణయాలతో విభేదించి బీఆర్ఎస్‌లో చేరా.

నవ : బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత అనేక విమర్శలు వస్తున్నాయి కదా..

ఆర్ ఎస్ పీ : అవును నిజమే ముందుగా మోడీని గద్దె దించాలంటే బీఎస్పీ సరైనవేదిక అనుకున్నా. ఆ తర్వాత తెలిసింది కేంద్ర నాయకత్వం బీజేపీతో సఖ్యత ఉందని. ప్రజాస్వామ్య బద్ధంగా కలిసి వచ్చిన బీఆర్ఎస్ తో పొత్తువద్దని చెప్పింది. తెలంగాణలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చూస్తే ఒంటరిగా పోటీ చేసి శత్రువును దెబ్బతీయలేం. అందుకే బీఎస్పీని విడిచి ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరా. ముఖ్యంగా తెలంగాణ వాదం.. బహుజనవాదం కలయికతో తెలంగాణలో బహుజనీకరణ జరిగి న్యాయం సమపాలలో జరుగుతుందనే నమ్మకం ఉంది. బీఆర్ఎస్‌లో చేరి నాగర్ కర్నూల్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా.

నవ : దేశ రాజకీయాలను పరిశీలిస్తే రాజ్యాంగానికి ముప్పు ఎవరూ..?

ఆర్ ఎస్ పీ : వందకు వందశాతం భారత రాజ్యాంగానికి బీజేపీ వల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనేకసార్లు కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు సైతం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రకటనలు ఇస్తున్నారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా సమస్యలు ఏవీ పట్టించుకోకపోగా ప్రజలకు ఇబ్బంది కలిగే చట్టాలను అనేకం తెచ్చిపెట్టింది. రాజ్యాంగాన్ని మార్చుతామన్న బీజేపీని ముందు మార్చాలి. లౌకిక ప్రజాస్వామిక శక్తులకు పట్టం గట్టాలి. గతంలోనే రాజ్యాంగాన్ని మార్చడానికి సమీక్ష చేశారు. ఇప్పుడేమో 100 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న దూకుడు బీజేపీ నాయకులు ప్రదర్శిస్తున్నారు.

నవ : భారత రాజ్యాంగం స్థానంలో హిందూ సనాతన ధర్మాన్ని తేవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది కదా..

ఆర్ ఎస్ పీ : 125 మంది ప్రొఫెసర్లు సనాతన ధర్మాన్ని అమలు చేయాలని కోరుతూ రాజ్యాంగాన్ని మార్చే యోజనలో ఇటీవల ఒక సమావేశం ఏర్పాటు చేశారు. మీరు ఒక ముసాయిదా తీర్మానాన్ని సైతం ఇచ్చారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఉండరాదని, మహిళలు ఇంటికే పరిమితం కావాలని , విద్య అభ్యసించరాదని ఆ ముసాయిదాలో ఉంది. హిందూ రాజ్యం ఏర్పాటు కావడం ద్వారా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని వారు ఒక నివేదిక ఇచ్చారు. ఇలాంటి విధానాల వల్లే ప్రస్తుతం బీజేపీకి దేశంలో ఎదురుగాలి వీస్తోంది.

నవ : హిందూ మతంపై మీ అభిప్రాయం ఏమిటీ..?

ఆర్ ఎస్ పీ : మనం అంతా హిందువులమే ఇందులో ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ బీజేపీ నాయకులు కొత్తగా హిందూ మతం , రామజన్మ భూమి , రామగుడి అనే పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉంది. హిందువులే మెజారిటీగా ఉన్న ఈ దేశంలో మనకు హిందూ మతం గురించి.. రాముని గురించి బీజేపీ నాయకులు చెప్పాల్సిన అవసరం లేదు.

నవ : బీఆర్ఎస్ లౌకిక పార్టీ అనే నమ్మకం మీకుందా ..?

ఆర్ ఎస్. పీ : బీఆర్ఎస్ పై మాకు నమ్మకం ఉంది. ఈ దేశంలో కాంగ్రెస్ కాలంలోనే కమ్యూనిస్టులపై ..నక్సలైట్లపై .. ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగిన విషయం ఈ దేశ ప్రజలు మరువరు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే బాబ్రీ మసీదును కూల్చివేసిన ఘటన మన కండ్ల ముందు ఉంది. తెలంగాణలోనూ అనేక ఘటనలు జరిగాయి. తెలంగాణ ఉద్యమం కోసం 12 వందల మంది విద్యార్థులు అమరులయ్యారు. ఇంద్రవెల్లి ఘటన అప్పట్లోనే జరిగింది. వేలాది మంది కమ్యూనిస్టులను బెంగాల్లో కాల్చి చంపిన ఘనత వారిది. అందుకే తెలంగాణలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ 100 శాతం లౌకిక పార్టీ అని చెప్పవచ్చు.

నవ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోంది కదా..

ఆర్ ఎస్ పీ : తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలు వట్టి బూటకం. ఇచ్చిన గ్యారెంటీలలో15 పథకాలు ఉన్నాయి. అవన్నీ అమలు చేస్తేనే ఆరు గ్యారంటీలు అమలైనట్లు. తెలంగాణ తోపాటు అనేక ప్రాంతాలలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే అస్తిత్వ ఉద్యమాలు వచ్చాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలకు ఆశలు సన్నగిల్లాయి. జనవాడ చర్చిలో ప్రార్థనలు చేస్తుంటే జరిగిన దాడిని ఆ పార్టీ ఆపలేకపోయింది. రాష్ట్రంలో 420 గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మాట తప్పిన పార్టీని మట్టి కరిపించాలి.

నవ : పార్లమెంట్ అభ్యర్థిగా మీ గెలుపు కోసం ఎమ్మెల్యేలు ఎలా కృషి చేస్తున్నారు..?

ఆర్ ఎస్‌పీ : మా ఎమ్మెల్యేల కృషి అభినందనీయం. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి నా గెలుపు కోసం అవిరళ కృషి చేస్తున్నారు. అందుకే నియోజకవర్గాలలో ఓటు బ్యాంకు పెరిగింది. నాగర్ కర్నూల్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా 25 వేల మెజార్టీ వస్తుంది. గద్వాల అలంపూర్ అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గం లో మంచి ప్రజాధరణం ఉంది. పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేల మద్దతుతో అత్యంత మెజార్టీతో గెలుస్తానన్న విశ్వాసం మాకుంది.

నవ : గత పాలకుల వైఫల్యాలు వివరించండి..

ఆర్ ఎస్ పీ : తెలంగాణలో కేంద్రం నుంచి రావాల్సిన ఎలాంటి పథకాలు రాలేదు. రైల్వే లైన్లో ఉపాధి కోసం పరిశ్రమలు యూకో టూరిజం వంటివి ఇక్కడికి తీసుకురావడానికి ఎలాంటి కృషి జరగలేదు. తెలంగాణలో 90 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటారు. పది శాతం పట్టణ ప్రాంతాల్లో ఉంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. అందుకే పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఉద్యోగాలకు అర్హులయ్యే విధంగా నైపుణ్యం పెంచాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలి. నైపుణ్యం పెంచే సెంటర్లను గ్రామాలలో ఏర్పాటు చేయాలి. అచ్చంపేట కొల్లాపూర్ ప్రాంతాలలో విస్తారమైన వనరులు ఉన్నాయి. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. పరిశ్రమలు లేకపోవడం వల్ల చదువుకున్న నిరుద్యోగులు ఆటో కార్మికులుగా భవన నిర్మాణం వంటి పనుల్లో తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. సున్నం చేనేత కాటన్ కలప బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు. విద్యారంగంలో దూసుకుపోతున్న నాగర్కర్నూల్ వనపర్తి జిల్లాలను విద్యాహబ్‌గా తీర్చిదిద్దవచ్చు.

నవ : పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదాలో మీ అభిప్రాయం ఏమిటీ..?

ఆర్ ఎస్ పీ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాగా గుర్తించి నిధులు కేటాయించాలి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ముందుకువెళ్లడం లేదు. సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సి ఉంది.

నవ : మీరు టీఆర్ఎస్ లో చేరిన తర్వాత మీ తమ్ముడు సహకరించడం లేదు బీఆర్ఎస్ లో ఉన్నవాళ్లు పార్టీ వీడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి కదా

ఆర్ ఎస్ పీ : నేను ఏనాడు నా సొంత ప్రయోజనాల కోసం పనిచేయలేదు. నా జీవితమంతా ప్రజాసేవకోసమే కృషి చేశా. ఉద్యోగంలో ఉంటూ విద్యార్థుల అభివృద్ధి కోసం నేను ఏమి చేశానో ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. మా తమ్ముడు ఆయన రాజకీయాలు ఆయన వ్యక్తిగతం. కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కారులు మార్క్స్ చెప్పినట్లు వర్గం కోసం పనిచేయాలి తప్పా వ్యక్తిగతం కోసం పని చేయరాదనేది నా నమ్మకం. అతనిని నేను శాసించలేను. మారుతున్న సమాజంలో ఎవరిపై మనం హుకుం జారీ చేయలేం. ఇక పార్టీని వీడుతున్నట్లు మీరు అంటున్నారు. చిన్న చిన్న ఘటనలు సహజమే. కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పుంజుకున్నామాట వాస్తవం.

నవ : నాగర్ కర్నూల్ లో ప్రముఖ సామాజిక సేవకులు విశ్రాంతి ఉద్యోగులు ధర్మరాజు సేవలు వినియోగించుకోవడం లేదనే విమర్శలపై మీ అభిప్రాయం.

ఆర్ ఎస్ పీ : నేను ధర్మరాజుతో గతంలో రెండు సార్లు మాట్లాడాను. అతను మంచి ఉద్యమ కారుడు నాకు బాగా సుపరిచితుడు. ఇంకా ఎన్నిసార్లైనా ఆయనతో మాట్లాడుతాను అనుకూలంగా మార్చుకుంటాను. నేనుఎవరితో బేషజాలకు పోను. ధర్మరాజును పిలిపించుకొని మాట్లాడుతా.

నవ : మీరు ఎన్నికల సమయంలో ప్రజలకు ఎలాంటి పిలుపునిస్తున్నారు..?

ఆర్ ఎస్ పీ : ప్రజలు విజ్ఞులు. వారికి అన్ని తెలుసు. ఈ ప్రాంతంలో ఎవరు రాజకీయాలలో ఉన్నారు.. ఎవరు ఏ మేరకు పనిచేస్తున్నారో వారికి తెలియనిది కాదు. నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజాసేవ చేయాలనే తపన ఉంది. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఓటర్లకు నేను వినమ్రంగ విజ్ఞప్తి చేస్తున్నాను. భారీ మెజార్టీతో గెలిపిస్తే విద్య, ఉద్యోగాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా.

మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని పోతన్ పల్లి , కోటకద్ర , జైనాలిపూర్ గ్రామాలలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మన పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి ఇప్పుడు మన ముఖ్యమంత్రిగా ఉన్నారు.. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ పథకాలు హామీ ఇచ్చారు.. ఆ హామీలలో ఐదు గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయని, ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయాయని, కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇచ్చి నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు. పద్నాలుగు అసె ంబ్లీ నియోజకవర్గాల్లో పన్నెండు అసెంబ్లీ సభ్యులను గెలిపించినందుకు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యా రని చెప్పారు. ఇక మిగిలింది మన పాలమూరు గత 70 సంవత్సరాల పాటు ఎంతో గొసకు గురైందని ,అభివృద్ధికి నోచుకోలేదని, మనం రాజకీయ భిక్ష పెట్టిన కేసీఆర్ సైతం మోసం చేసి తన సొంత జిల్లా మెదక్ జిల్లాకు యాభై వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేసుకుండు కాని, పాలమూరు కు మోహం చాటేసిండని, డబుల్ బెడ్రూం ఇల్లు పేరుతో తీరని అన్యాయం చేసి సవితి తల్లి ప్రేమ చూపారని ఆరోపి ంచారు. రైతులకు సాగునీరు అందించేందుకు ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని, విద్యారంగంలో వెనుకబాటుతనంతో చదువుకు దూరమౌతున్న విద్యార్థులు కోసం విద్యాసంస్థలను స్థాపించేందుకు 10 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. గతంలో పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేం దుకు ఇందిరమ్మ గారు ప్రధానిగా వున్నప్పుడు ఇంది రమ్మ ఇండ్లు ఇచ్చిందని.. కానీ, గత పది సంవత్స రాలుగా అధికారంలో ఉన్న బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ఇన్‌చార్జీగా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాం గ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచి వారి గౌరవాన్ని పెంచేందుకు ప్రతి పాలమూరు బిడ్డ కృషి చేయాలని సూచించారు.

వంశీచంద్ రెడ్డి గెలుపు పాలమూరు అభివృద్ధికి మలుపు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మైబు, టీ పీసీసీ ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముది రాజ్, బెక్కరి మదుసూన్ రెడ్డి, మల్లు నర్సింహ్మారెడ్డి , శేఖర్‌నాయక్, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, సీపీఐ(ఎం) కురు మూర్తి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ఆంజనేయులు, రాజు, చెన్నయ్య, గోవింద్ యాదవ్, వెంకట్రాములులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'గుడిగంటలు'ను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గురువారం ఉదయం బూత్‌లలో ఉండే ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరూ దాదాపు ఐదు నిమిషాల పాటు ఘంటానాదం చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు మనకు అగ్ని పరీక్ష అని, విజ్ఞత తోటి ఆలోచన చేసి వివేకం తోటి ఓటు వేస్తారా లేక ఎమోషనల్ కు గురై అజ్ఞానంతో ఓటు వేస్తారా ఎటు వైపు మన మహబూబ్ నగర్ ఓటర్లు నిలుస్తారో చూడాలని చెప్పారు. ఆ భగవంతుడు 70 యేండ్లుగా మన వెనుకబాటు తనాన్ని తరిమి వేసి అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని మన పాలమూరు ఓటర్లకు ఇచ్చారని, ఇన్నాళ్లు కరువు తో, వలసలతో నష్టపోయాం, ఇన్నాళు మన పక్కన కృష్ణానది నీళ్ళు మనం వాడుకోవడానికి అవకాశం ఉన్నా వాడుకోవడానివీలు కాకపోయి రైతు కండ్లల్లో కారే కన్నీళ్లు చూసాం తప్పా ఇన్నాళ్లు కరుణించిన దేవుడు లేడని అన్నారు. ఇప్పుడు ఆ దేవుడే కరుణి ంచాడు.. మన బాధలు చూసి చలించాడేమో అందుకే మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి ఎన్నో పూజలు చేస్తే నో కాని దొరకని ఫలం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారన్నారు. కరుణించి ఆ దేవుడే మన పాలమూరు అభివృద్ధికి వీలునామా రాసిండు.. లక్ష కోట్ల రూపాయల తో ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయమని , మరి ఇంతటి గొప్ప అవకాశం మన పాలమూరు కు వచ్చిందన్నారు. ఇన్నాళ్లు శాప గ్రస్తులు గా ఉన్న మన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు రేవంత్ రెడ్డి ని బలపరిచి ఓటు వేస్తారో, లేక అభివృద్ధికి సంబంధం లేని విషయాలతో అభివృద్ధికి విఘాతం కలిగిస్తారో.. మన వేలుతో మన కన్నును మనమే పొడుచుకుని భవిష్యత్ తరాలను సైతం బాధపెట్టడం చేసిన వాళ్లం అవుతామని తెలిపారు. కేసీఆర్ ను మెదక్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు అందుకే ఏ ఎన్నికలు జరిగినా అక్కడ విజయాన్ని సొంతం చేసుకున్నారు. కారణం కేసీఆర్ సొంత జిల్లా.. మెదక్ జిల్లాకు నిధులు వరదలా పారించారు. రూ.50 వేల కోట్లతో అభివృద్ధి చేసి ఎన్నో కంపెనీలు అక్కడ పెట్టించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. మరి ఇప్పుడు మనకు అలాంటి అవకాశమేవచ్చిందని మన పాలమూరు జిల్లా వాసి, మన రక్తం పంచుకోకపోయినా ఈ మట్టిలో పుట్టిన మన ఇంటి మనిషి కాబట్టి లక్ష కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి స్థానంలో నిలిచిన మూడు మాసాలకే 10 వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా కొడంగల్ లో మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజ్ అగ్రికల్చర్ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల తో పాటు గా మన పాల మూరు విశ్వవిద్యాలయం లో ఇజినీరింగ్ కాలేజ్ లా కాలేజ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు అన్ని అనుమతులు ఇచ్చారని పేర్కొ న్నారు. దేవరకద్ర, నారాయణ పేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించి రూ.4వేల కోట్ల తో లక్షా ముప్పై వేల ఎకరాలకు సాగునీరు అందించే కొడంగల్ - నారాయణపేట మక్తల్ ఎత్తిపోతల పథ కానికి శ్రీకారం చుట్టారన్నారు. పాలమూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ. 268 కోట్ల అనుమతులు ఇచ్చారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారం భించ నున్నట్లు చెప్పారు. 25 వేల ఎకరాల ఫారెస్ట్ భూ మిని ఇకో ఫారెస్ట్ గా అభివృద్ధి కి బాటలు వేస్తున్నారని చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు అనతి కాలంలోనే మన కళ్ల ముందు కనిపిస్తున్న స్వర్గాన్ని కాదని ఏదో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చే వారిని నమ్ముతారా మన పాలమూరు ఓటర్లు ఆలోచించాలని కోరారు. అభివృద్ధి లేమిని రూపుమాపేందుకు లభించిన అరుదైన అవకాశం అందిపుచ్చుకుని రేవంత్ రెడ్డి పంపించిన మన పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతి ఇద్దాం అని మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్ పీ వెంకటేష్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మన్ యాదవ్, అజ్మత్ అలి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించండి

- డోర్ టు డోర్ క్యాంపియన్‌లో సీపీఐ(ఎం), కాంగ్రెస్



మహబూబ్ నగర్ : ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని వీరన్నపేట్ డబల్ బెడ్ రూమ్ , దివిట్పల్లిలో డబల్ బెడ్ రూమ్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని. సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ నాయకులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు , సోమ్లా నాయక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని తెలిపారు. దేశప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. దేశం, రాష్ట్రంలో తెలంగాణ ఇండ్లు లేని పేదలంటూ ఉండ కూడదని చెప్పి మాట్లాడిన బీజేపీ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో హామీలను తుంగలో తొక్కేసిందన్నారు. స్విస్ బ్యాంకులో దాచిన నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరూ అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ఈ దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలను రైల్వే ను, బీఎస్ఎన్ఎల్, పోస్ట్ ఆఫీస్, తదితర రంగాలన్నింటిని ప్రభుత్వం ఆధీనంలో ఉంటే వాటిని ప్రైవేటు పెట్టుబడుదారుల చేతుల్లోకి కట్టబెట్టిన బీజేపీ ప్రభుత్వానికి ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలన్నారు. ఈ దేశంలో ఏళ్ల తరబడి నల్ల బొగ్గును తవ్వే ఘనులు ఇక్కడ ఉంటే వాటిని తీయకుండా ఇతర దేశాలతో కుమ్మకై ప్రైవేటు పెట్టుబడుదారులకు కట్టబెట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలో అమలయ్యాయన్నారు. ప్రజలుకాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కార్య దర్శి వర్గ సభ్యులు బోల్లె చంద్రకాంత్, జీ రాజ్ కుమార్, కడియాల మోహన్, ప్రశాంత్, ప్రవీణు, వరదగాలన్న, గోనెల రాములు, రాములయ్యకు హాజీ భాయ్ శీను మన్నెం లక్ష్మణ్ , ఈశ్వర్ , నందు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని..

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి : ఎంపీపీ

మిడ్జిల్ : ఎన్నికలలో అబద్దాలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు, మండల అధ్యక్షులు పాండు , బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి అన్నారు. మాజీమంత్రి డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వస్పుల, మంగళిగడ్డతండా గ్రా మాల్లో మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్‌రెడ్డికి మద్ద తుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎంపీపీ , జెడ్పీటీసీ , బీఆర్ఎస్ జిల్లా నాయకులు, శ్రీనివాస్ గుప్తా, జంగారెడ్డి మండల అధ్యక్షులు పాండు యాదవ్‌లు మాట్లాడుతూ13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్ర మంలో మధుసూదన్ రెడ్డి, మాత్య నాయక్, యూత్ అధ్యక్షులు బంగారు, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్,నవీన్ చారి, మతిన్, నర్సింహా, చెన్నయ్య వెంకటయ్య శ్రీనివాస్, సుకుమార్, జగన్ గౌడ్, గోపాల్, సురేష్, పాండు నాయక్ , గోపాల్ నాయక్ , ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటేయడం ఓటర్ల బాధ్యత

- స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్
- బూత్ అవగాహనా గ్రూపుల కార్యక్రమాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో బూత్ అవగాహనా కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్ కార్యక్రమాలు నడుస్తున్నాయని నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్. స్థానిక రాజేంద్రనగర్ లోని వ్యాపార సముదాయాల్లో మరియు గృహ సముదాయాల్లో "ఓటింగ్ స్లిప్" ల పంపిణీని పర్యవేక్షించారు. బూత్ లెవల్ అధికారి తో కలిసి పలువురు ఓటర్లతో మాట్లాడుతూ ఈ నెల 13 న నిర్వహించబోయే ఎన్నికల్లో ప్రతీ ఓటరు తమ ఓటు హ క్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సాయంత్రం 6 గం. వరకు ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బూత్ అవేర్ నెస్ గ్రూపుల తో మాట్లాడుతూ "ఓటేయడం ప్రతీ ఒక్కరి బాధ్యతని, ప్రతీ ఇంట్లో ఒక్క ఓటు వ్యర్థం కాకుండా ఓటింగ్ పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి సిబ్బంది సందీప్, మాసూంబాబా,బాలరాజు, బూత్‌లెవల్ అధికారి శివ పాల్గొన్నారు.

అకాల వర్షానికి .. తడిసిన వారి ధాన్యం

మహమ్మదాబాద్ : అకాల వర్షానికి వరి ధాన్యం తడిసిపో వడంతో రైతులు బిక్కుబి క్కుమం టున్నారు. మండలంలోని గాది ర్యాల్ గ్రా మంలో బుధవారం వర్షం కురిసిన కారణంగా విక్రయి ంచేందుకు ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయి పో యింది. అను కోకుండా ఒకేసారి వర్షం రావడంతో ఊహించని రైతులు వరి ధాన్యాన్ని కాపాడు కోలేకపోయారు. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 8 రోజులైనా అమాలీలా కొరతతో వరి ధాన్యం కొనుగోలు జపం జరుగుతుందని ఇది ఒక కారణమని రైతులు పేర్కొంటున్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం

- బహుమతుల ప్రదానం
- రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని మహబూబ్ నగర్‌లో బుధవారం అట్టహాసంగా నిర్వహించినట్లు రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ తెలిపారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం ప్రభుత్వ ఎన్ టీ ఆర్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నోబెల్ పురస్కార గ్రహీత, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీ డూన్‌హంట్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ , ఎం సీ మెంబర్, యూత్, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తల బాబుల్ రెడ్డి, అశ్విని చంద్రశేఖర్, కే.అశోక్ కుమార్ , రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ జి.స్వాతి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే రోజు వివిధ సమస్యల తో బాధపడుతున్న వారికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది వాలంటీర్లు, అనేక స్వచ్ఛంద సంస్థలు సహాయం చేస్తున్నాయని అన్నారు. అలాంటి వారందరి గౌరవార్థంగా రెడ్ క్రాస్ దినోత్సవం ఏర్పాటు చేయబడిందని అన్నారు. రెడ్ క్రాస్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. రెడ్ క్రాస్ దినోత్సవ సందర్భంగా ఎన్ టీ ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాల పై నిర్వహి ంచిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. అంతేకాకుండా మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసులు, హిమనీల , యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు బాబుల్ రెడ్డి, అశ్విని చంద్రశేఖర్, అశోక్ కుమార్, మేనేజర్ ఏ. నరసింహా, కళాశాల అధ్యాపకులు డాక్టర్ నాగలక్ష్మి, వాసంతి, రెడ్ క్రాస్, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





ఆగిన ఆటోను.. కారు ఢీ, ఇద్దరికీ గాయాలు

హన్వాడ : ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికీ గాయాలైన సంఘటన మండలలోని నాగినూన్ పల్లి గ్రామంలో బుధవారం చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్వేపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య రాజు ఆటోను రోడ్డు పక్కకు నిలిపి ఉన్నారు. దౌల్తాబాద్ మండలంకు చెందిన కార్ డ్రైవర్ అజాగ్రత్తతో వీరిని ఢీకొట్టడంతో వీరికి తీవ్ర గాయాల య్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

నందకిశోర్ గుప్తా మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం




నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నందకిషోర్ గుప్తా మంగళవారం రాత్రి 10:30 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బుధవారం ఉదయం మృతుడి ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు ఎల్ఐసీ కృష్ణ, రవి యాదవ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, చీర్ల సత్యం సాగర్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అరుణ్ వర్ధంతి



మదనాపురం : ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేసిన అరుణ్ సేవలు మరు వలేనివి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు తెలిపారు. మండల పరిధిలోని అజ్జకోలులో అరుణ్ వర్ధంతి వేడుకలను మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అరుణ్ గతంలో సీపీఐ(ఎం) పార్టీ నుండి పోటీ చేసి వార్డ్ సభ్యులుగా, అజ్జకోలు పార్టీ శాఖ కార్యదర్శిగా ఎంపికయ్యారని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపారని వెల్లడించారు. ఎంతో మంది మనస్సును గెలిచి అభిమానాన్ని సంపాదించుకున్న అరుణ్ చిన్న వయసులో అమరు డయ్యారని, ఆయన లేని లోటు జీర్ణించుకోలేనిదని వాపోయారు. మండలంలోని శాఖ సభ్యులందరం ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తామని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు చీర్ల ప్రసాద్, బడికిని విష్ణు, చిరంజీవి, వెంకటేష్, వార్డ్ సభ్యులు కోటకొండ చెన్నయ్య, మొగిలి, సత్యన్న, మనివర్ధన్, మాసన్న, మన్యం, నారాయణ, హమాలీ సంఘం నాయకులు శ్రీనివాసులు, చెన్నయ్య, బాలకృష్ణ, వెంకటేష్, ఆంజనేయులు, కురుమూర్తి పాల్గొన్నారు.



కేంద్ర హోం మంత్రి పర్యటనపై ఎస్పీ బందోబస్తు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ, హెలిపాడ్ ఏర్పాట్లు వనపర్తి ఎస్పీ రక్షిత కె.మూర్తి బుధవారం పరిశీలించారు. హెలిపాడ్, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటులు పరిశీలించారు. బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హోం శాఖ మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్.వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ముని, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్, మల్లేష్, వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న, రామరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి ఓటెయ్యండి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్



నవతెలంగాణ - వనపర్తి

ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డికి ఓటు వేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా ప్రజలను కోరారు. బుధవారం మదనపురం మండల కేంద్రంలో హమాలి కార్మికుల సమావేశం నిర్వహించారు. బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించాలని, ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్ ఓటేయాలని ఆయన చెప్పారు. మోడీ పాలనలో ధరలు తారస్థాయికి చేరుకున్నాయని నాగరాజు, మన్నెము, వెంకటస్వామి, సవరయ్య, రమేష్, జి.ఆంజనేయులు, ఎస్.ఆంజనేయులు, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మంగలి శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బైరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు బాలరాజు, మండల అధ్యక్షులు యాదగిరి, కార్యదర్శి గోపి మృతుడి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, మండల సంఘం ఆధ్వర్యంలో రూ. 5016 ఆర్థిక సాయం అందజేశారు. గతంలో శ్యామ్ నాయి బ్రాహ్మణుల సేవా సంఘం మండల అధ్యక్షులుగా పనిచేయడం జరిగిందని, నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం, సంఘం అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారు చనిపోవడం బాధాకర విషయం అన్నారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా కల్పించి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బాలరాజు, సాయి బాబు, జయశంకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందించిన పూర్వ విద్యార్థులు

పెబ్బేరు : మున్సిపాలిటీ చెలిమిల్లకు చెందిన శంకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి పూర్వ విద్యార్థుల బృందం బుదవారం శంకర్ కుటుంబ సభ్యులకు తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించారు.శంకర్ పెబ్బేరు మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్నారు.కొన్ని నెలల కిందట నుండీ ఆరోగ్యం బాగలేకపోవడంతో మిత్రుడు మంచం పట్టిన్నట్లు తెలుసుకున్న పూర్వ తోటి విద్యర్థులు చేయి చేయి కలిపి కొంత డబ్బు జమ్మచేసి అందజేసినట్లు తెలిపారు. తొందరగా తమ మిత్రుడు శంకర్ ఆరోగ్యం కుదుపడుతుందని ఆశాబావ వ్యక్తం చేశారు. కార్యక్రమములో వీరబోజాచారి, నాగేశ్వర్ రెడ్డి, బాలరాజు, శ్యాంసుందర్, చందన్ కుమార్ రెడ్డి, మాధవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, ఖాజా, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చదువు ఒక వజ్రాయుధం లాంటిది

- చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి
- శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



వనపర్తి : చదువు ఒక వజ్రాయుధం లాంటిదని, చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రభు లింగం అన్నారు. వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో(ఎంపీహెచ్‌డబ్ల్యూ-ఎఫ్) ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు శిరీష 461, సెకండ్ ర్యాంకు 460, ద్వితీయ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా 960, సెకండ్ ర్యాంకు సుష్మా 938 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల యాజమాన్య సభ్యులు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభులింగం మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం వల్ల తొందరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు బి.రామ్ రెడ్డి, ఎండి.చాంద్ పాష, సిబ్బంది అబ్దుల్ సాదిక్, శ్రీలక్ష్మి, రేణుక లు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

మతోన్మాదం బీజేపీని, బీఆర్ఎస్ ఓడించండి

- సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - పానగల్

మతోన్మాదం బీజేపీని, బీఆర్ఎస్ ఓడించి ఇండియా కూటమి బలపరిచిన నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) కాంగ్రెస్ ఎన్నికల సభ పానగల్ మండలం రేమద్దు గ్రామంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల సభకు ముఖ్య అతిథులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.బాల్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పానగల్ మండల్ మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇది సంవత్సరాల బీజేపీ పాలన ప్రజలకు చేసింది ఏమీ లేదని వారి విమర్శించారు. పది సంవత్సరాలు కాలంలో మతోన్మాదం పేరుతో ప్రజలకు మోసం చేస్తూ రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు తీసుకొచ్చి మోసం చేస్తూ కార్మిక చట్టాలను కాల రాస్తూ కాలరాస్తుందని వారి విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగం ఇస్తామని చెప్పిన బీజేపీ ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారన్నారు. బీఆర్ఎస్ పాలన రెండు లక్షల రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, ఉద్యోగం బీఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానం పరిమితం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.

ఈసారి అధికారం లో బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చి హిందూ రాజ్యాంగ ఎవరిస్తామని కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహించి సామాన్య ప్రజలను భారం వేయడానికి ఈ ప్రభుత్వం? కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహించి సామాన్య ప్రజలను భారం వేయడా నిక బీజేపీ ప్రయత్న చేస్తుందని వారు విమర్శించారు. ఎన్నికల్లో రెండు పార్టీలను బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి ఇండియా కూటిమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు మల్లు రవికి గెలిపించాలని వారు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కే.వెంకటయ్య, భగత్, ఎం.వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీనివ్వాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ఘణపురం మండలం ఉప్పరిపల్లిలో ఎన్నికల ప్రచారం



వనపర్తి : దేశంలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లను అందిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, అందుకోసం తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా పరిధిలోని గణపురం మండలం ఉప్పరపల్లిలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో డాక్టర్ జిల్ల చిన్నారెడ్డితో పాటు రాష్ట్ర ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్, ఘణపురం మండల అధ్యక్షులు విజయ్‌కుమార్‌లు పాల్గొని బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ నిధులు వస్తాయని, పథకాలు అమలు అవుతాయని చెప్పారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో 5 ఇప్పటికే అమలు చేస్తుందని చెప్పారు. రాహుల్ గాంధీ 10వేల కిలో మీటర్లు పాదయాత్ర చేశారన్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని కోరారు. ఈ గ్రామంలో స్కూల్, నీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, ఎస్టీసెల్ సెక్రటరీ దేవుజ్య నాయక్, ఎస్సీసెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, దామోదర్ రెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, గోపాలపేట మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్, చెన్న రాములు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ కో-ఆర్డినేటర్ గద్దం వినోద్, మైనారిటీ యూత్ నాయకులు ఇర్షాద్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ్, దిలీప్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఏ.కుమార్, రవి హాజీద్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్రాములు, శ్రీనివాసులు, మన్నెం, శ్రీశైలం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

వనపర్తి : ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రాల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కానుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల దేవన్న నాయుడు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు రాయిగడ్డ ఒకటో వార్డులో మండల దేవన్న నాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చిన పార్టీకే పట్టం కట్టాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాళ్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వకుండా ఆస్తులు ఉన్నవారికి డబుల్ ఇచ్చారన్నారు. మరి సీసీ రోడ్లు రాజకీయ నాయకుడి ఇంటి చుట్టూ వేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ 10లక్షలు పెంచడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు గ్యారెంటీలు అమలవుతున్నాయని ఓటర్లకు వివరించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి మల్లు రవి గారిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, వంశ మౌని మోహన్, ఆర్‌టి.కిరణ్, బోయ నరసింహ, ఉండే కోటి చిన్న మన్యం, మోహన్ రాజ్, ఏటీఎం మహేష్, సుగురు భాస్కర్, చింటూ, మహిళలు, మహేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.





ప్రజా సమస్యలు పట్టించుకోని పార్టీని ఓడించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు

నవతెలంగాణ - అమరచింత

దేశంలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో కోతలు విధిస్తూ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపిస్తూ విచారం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని ఈ పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా నెరవేరుస్తారని తెలిపారు. బీజేపీ. బీఆర్ఎస్ పార్టీలను పార్లమెంటు ఎన్నికలలో ఓడించి భారీ మెజార్టీతో చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అబ్రహం, శ్రీహరి, మోష, కాంగ్రెస్ నాయకులు తిరుమలేష్, మహేందర్ రెడ్డి, భగవంతు రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి.. కాంగ్రెస్ ను గెలిపించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి



నవతెలంగాణ-వనపర్తి

ప్రస్తుతం కొనసాగుతున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో 13వ తారీకు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని రాజనగరం వడ్డెగెరి, వనపర్తి వ్యవసాయ మార్కెట్, అంకూరు ప్రాంతాల్లో తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల్లో బీజేపీ చేస్తున్న అరాచకాలను బుక్ రూపకంగా బుక్కులు కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రైతులు, కార్మికులకు వివరించినట్లు తెలిపారు. రైతులకు తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని నరేంద్ర మోడీ మోసం చేశారు. ఆదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెట్టిన రైతులు కార్మికుల కడుపులు కొట్టి బడా కార్పొరేటు వ్యక్తులకు కొమ్ముకాస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని మోసపూరిత హామీలతో అధికారంలోకి రావాలని కులమతాలలో చిచ్చు పెడుతు యువతను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీకి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. రైతులకు కార్మికులకు మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని 28 మంది గుజరాతీల బడా కంపెనీల అప్పులను మాఫీ చేసిన బీజేపీకి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. నల్లధనంతో పేరుతో ప్రజలను మోసం చేసిన బిజెపిని ఓడించి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కార్మికులకు మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజనగరం లలిత, నాగమ్మ బుచ్చమ్మ భాగ్యమ్మ, యాదగిరి, వ్యవసాయ మార్కెట్లో రైతులు రమేష్, నాగన్న, చిన్నయ్య, వెంకటయ్య, బాలస్వామి, అంకురులో నర్సమ్మ, వెంకటేశ్వరమ్మ, సునీత, రాములమ్మ, నారాయణ, చిన్న వెంకటమ్మ, బుడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

- సీపీఎం,కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం
- జోరుగా కాంగ్రెస్ ప్రచారం

అమరచింత: ఈనెల 13న జరుగునున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం అమరచింత మున్సిపాలిటీలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని 1, 2, 3, 4, 5, 6, 10 వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బి.వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నికలలో మతోన్మాద పార్టీని చిత్తుగా ఓడించి ఇండి యా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీ చంద్ రెడ్డినీ అత్యధిక గెలిపించాలని కోరుతూ ఓటర్లకు కోరారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆర్ఎస్.రమేష్, మండల నాయకులు అజయ్, బుచ్చ న్న, శ్యాంసుందర్, మత్స్య కార్మిక సంఘం నాయకు లు టీపీ రవి, జలగరి రాములు, నాగరాజులు ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారంను ప్రతి వార్డులలో ముమ్మ రంగా కొనసాగించారు. కాంగ్రెస్ నాయకులు కాసిం ఖాన్, దుబాయ్ మైనద్దీన్, మహమూద్‌లు పల్గొని ఈ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించాలన్నారు.

వీపనగండ్ల: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇండి యా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని కల్వరాల, గోవర్ధనగిరి, వీపనగండ్ల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ఇంటింటి ప్రచార కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్, మండల నాయకులు సూర్యవంశం వెంకటస్వామి, బొలమోని వెంకటస్వామి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.మహబూబ్ పాషా, మురళి, సిహెచ్.వెంకటయ్య మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి చెయ్యి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)





నాయకులు రవిప్రసాద్, మాజీ ఎంపీటీసీ పెంటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుధాకర్ రెడ్డి, చుక్క కర్ణాకర్, గట్టు రాజయ్య, కమ్మరి స్వామి, సుబ్రహ్మణ్యం, రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్, డ్రైవర్ విష్ణు చారి, సీపీఐ(ఎం) నాయకులు ఆశన్న, వెంకటేశ్వర్ గౌడ్, నవీన్, రామకృష్ణ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి మహేష్, భరత్ రెడ్డి, యాదయ్య, వెంకట్ రెడ్డి, కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని తోమాలపల్లి, వైశాఖపూర్, పాతపల్లి, పెబ్బేర్, తిప్పాయపల్లితోపాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకు లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూ ల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపిం చాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానా లను అమలు చేస్తుందని పేదల అభివృద్ధి జరగాలం టే కాంగ్రెస్ పార్టీ గెలవాలని మరోసారి ప్రజా పాలన కు ప్రజలు పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీల ను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక మంలో పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, తోమలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయ కులు రంగన్న, శివకుమార్, విష్ణు యాదవ్, రామన్ గౌడ్, రాములు, చంటి, శ్రీనివాసులు, ఉమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి : మండల పరిధిలోని బుధవారం అమ్మాయిపల్లిలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా డా. మల్లు రవిని భారి మెజారిటీతో గెలి పించాలని అమ్మాయిపల్లి గ్రామ ప్రజలను కోరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామంలో బుధ వారం ఉపాధి హామి కూలీలతో ప్రచారం నిర్వహిం చారు. ఎండలు ఎక్కువగా ఉండుటవలన తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం లోకి వస్తే ఉపాధి కులీ



400 రూపాయలకు పెంచు తుందని హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలతో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో డాక్టర్ మల్లు రవిని గెలిపించుకోవాలన్నారు. రైతు ఋణమాఫీ ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు మాఫి చేస్తుందని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఇప్పుటికె ప్రకటించినందున కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, చిదంబ రెడ్డి, కళ్యాణ్ రామ్, చంద్ర శేఖర్ యాదవ్, చిన్నంబావి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అమ్మాయిపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొనసాగించారు. ఆత్మకూరు పట్టణంలో ఐదో వార్డ్ నందు ఈర్లదిన్నె శ్రీనివాసులు, మేదరి శ్రీనివాసులు, నరసింహ, మహమ్మద్, నల్లగొండ శ్రీనివాసులు, 9వ వార్డు నందు కొండన్న, కృష్ణదాస్, ఆరో వార్డు నందు మేదరి నాగరాజ్, బుచ్చన్న, మండల పరిధిలోని పిన్నంచర్ల, మేడపల్లి, బాలకిష్టపురం గ్రామంలో గ్రామీణ ఉపాధి కూలీలకు నమూనా బ్యాలెట్‌తో ప్రచారం కొనసాగించారు. ఇటి కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు తులసిరాజ్, ఆత్మ కూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

పక్షుల సంరక్షణకు బర్డ్ ఫ్లై డైవర్ట్ రిఫ్లై టర్లను ఏర్పాటు చేయండి



నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ మండలం కృష్ణా నది పరివాహక ప్రాంత గ్రామం మంచాలకట్టను బుధవారం జన విజ్ఞాన వేదిక టీం సందర్శించింది. ఈ సందర్భంగా ఆదిత్య గ్రేటర్ ఫ్లెమింగో పక్షులు 760 కె.వి విద్యుత్ లైన్లను తాకి మృత్యువాతకి గురవుతున్నట్లు గుర్తించారు. పక్షులు ఇలా చనిపోవడం పర్యావరణ సమతుల్యానికి విగాతమని ప్రభుత్వం చొరవ చూపి బర్డ్ ఫ్లై డైవర్ట్ రిఫ్లెక్టర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహమ్మద్, రమణా, జలకం మద్దిలేటి ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి డిమాండ్ చేశారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను అతి తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటూ నష్టపోతున్నారన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు సరైన గిట్టు బాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యానికి సరైన ధర చెల్లించి ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలన్నారు.

కూలీలకు 200 రోజులు పని కల్పించాలి

- వ్య.క.స. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ



నవ తెలంగాణ-కోడేరు

వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరిగిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పని రోజులు తగ్గిపోతున్నందున ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తూ ప్రతిరోజు కూలీ ఆరు వందల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు. కోడేరు మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశంలో వ్యవసాయ కూలీలకు కూడా సమగ్రమైన చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వ్యవసాయ కూలీలకు కూడా ప్రసూతి సెలవులు, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వాలు సమగ్ర చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలు చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుతం ఉన్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచి కూలీల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ఆయన సూచించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం ఎత్తం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా యల్లపోగు వెంకట్, కార్యదర్శిగా ముద్రగొ ల్లా భారతి, ఉపాధ్యక్షులుగా షాగాది మహేష్, చక్కెరల రాములు, పబ్బా కమలమ్మ అల్లాడి హుస్సేనం, వడ్డే వెంకటమ్మ, సహాయ కార్యదర్శులుగా కుమ్మరి కృష్ణయ్య, రాసాల సాయమ్మ, నల్లవెల్లి గోపాల్, జి.శివకుమార్‌లతోపాటు 22 మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కోడేరు మండల నాయకులు ఆది భాస్కర్ కూడా పాల్గొన్నారు.

యువకులు రక్తదానానికి ముందుకు రావాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా.సుధాకర్ లాల్
- ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కందనూలు

యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా.సుధాకర్ లాల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవన సముదాయంలో రెడ్‌క్రాస్ దినోత్సవ వేడుకలను జిల్లా ఛైర్మన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ రెడ్‌క్రాస్ పౌండర్ హెన్రీ డ్యూనంట్ చిత్ర పటానికి పూల మాల వేసి ప్రారంభించారు. అనంతరం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా జిల్లా జనరల్ ఆస్పత్రిలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు స్వచ్ఛంధ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వ హించామన్నారు. ప్రస్తుతం జిల్లాలో రక్తం కొరత ఉందని జిల్లాల్లోని యువకులు, యువజన సంఘాలు రక్తదాన శిబిరాల నిర్వహణకు ముందుకు రావాలన్నారు. ఈ శిబిరంలో 16మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రెటరీ రమేష్ రెడ్డి, ట్రెజరర్ రాధాకృష్ణ, వైస్ ఛైర్మన్ శ్రీధర్, యుత్ రేడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, దినకర్ పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షో..



జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు కాలనీ నుంచి మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో ప్రారంభమై వైయస్సార్ చౌరస్తా వరకు కొనసాగింది. వైయస్సార్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ అబద్ధపు వాగ్దానాలను ప్రజలకు ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విడిచిందన్నారు ప్రజలకు మేలు జరగాలంటే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలపై అధికారులు రైతులను అప్రమత్తం చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ- కందనూలు

అకాల వర్షాలు నేపథ్యంలో బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, తాహసిల్దార్ లతో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి కలెక్టర్ ఉదయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులతో జిల్లాలో అకాల వర్షాల కారణంగా ఎక్కడైనా పంట నష్టం వాటిల్లితే పంట నష్టం వివరాలను పక్కాగా అందజేయాలని అధికారులకు సూచించారు. వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిందని చెప్పారు. బలమైన ఈదురుగాళ్లకు జరిగిన పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను ఏప్పటికప్పుడు నివేదించాలని ఆయన సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు టార్పాలియన్స్‌తో కప్పి ఉంచాలన్నారు. ధాన్యం తడవకుండా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ-కందనూలు

ఎన్నికల రోజున మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలింగ్ సన్నద్ధతపై బుధవారం అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, డీఎంహెచ్‌ఓ, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ, ఈఈ ఆర్డబ్ల్యూఎస్, డీఈఓ, డీపీఓ, డీడబ్ల్యూఓ, మున్సిపల్ కమిషనర్‌లు జిల్లా అధికారులులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 13న నిర్వహించే ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి 12న ఎన్నికల సామాగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కరోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుతుందన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి మంచి భోజన వసతులు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్‌లో ఈవీఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సరి చూసి అందజేయాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవీఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో భర్తీ చేయాలన్నారు.



వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల, వద్ద సిబ్బందికి నీడ ఉండే విధంగా చర్యలు చేపట్టి కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు, చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ఆయా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి బస్సుల ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి వారిని సంబంధిత పోలింగ్ సెంటర్లకు పోలింగ్ సామాగ్రితో సహా ఆయా రూట్లలో రూట్ మ్యాప్ ప్రకారం పోలీస్ బందోబస్తుతో ఎన్నికల కేంద్రాలకు చేర్చాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వివిధ రకాల మాత్రలతో ఆశ, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌ఓని ఆదేశించారు. పోలింగ్ ముందు రోజు నుండి పోలింగ్ అయిపోయంత వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులు, వయోవృద్ధుల కోసం వీల్ ఛైర్స్, ను అందుబాటు లో ఉండాలని ఏర్పాటు చేయాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక వసతులు, టెంటు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఉండేలా సరిచేసుకోవాలని డీపీఓను రిటర్నింగ్ అధికారి ఆదేశించారు.

పోస్టల్ బ్యాలెట్ ఈనెల 10 వరకు పొడిగింపు : రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (వీఎఫ్‌సీ) ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10వ తేదీ వరకు గడువును పొడిగించిందని నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. వాస్తవానికి బుధవారంతో గడువు ముగియగా, ఎన్నికల సంఘం మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు మరో రెండు రోజుల గడువు పెంచిందని, ఈ నెల 8వ తేది వరకు గడువు ఉండగా మే 10 వరకు రెండు రోజుల అవకాశం కల్పించినందున ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు.

రైతులను మోసం చేసిన బీజేపీని ఓడించండి

- ఇండియా కూటమి అభ్యర్థి మల్లురవిని గెలిపించండి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-కొల్లాపూర్

రైతు చట్టాలు వాపసు తీసుకునే సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అఖిల భారత రైతు సంఘాలకు రైతులకు రాసి ఇచ్చిన హామీలను అమలు చేయనందున పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు జిల్లా రైతాంగాని కోరారు. బుధవారం కొల్లాపూర్‌లో రైతు సంఘం మండల సమావేశం సందర్భంగా ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రిందట దేశంలోని రైతాంగానికి నష్టం చేసే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తే వాటిని రద్దు చేసేంతవరకు అఖిలభారత స్థాయిలో రైతు సంఘాలు పోరా టం చేస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు వ్యవసాయ రైతు చట్టాలను రద్దు చేయడం జరిగింది ఆ సందర్భంలో రైతు సంఘాలకు విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని దేశ వ్యాప్తంగా రైతులు పండించే పంటలకు మద్దతు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేస్తామని రైతు ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలను ఆదుకుంటామని రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని కేంద్రమంత్రి కుమారునిపై చర్యలు తీసుకుంటామని పలు రకాల హామీలు రాతపూర్వకంగా రాసిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా భారతదేశ రైతాంగాన్ని మోసం చేసిందని కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని తిరస్కరించాలని ఆయన రైతాంగాన్ని కోరారు. కేంద్రంలోని బీజేపీ 10 సంవత్సరాల పరిపాలనలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటు వారికి అమ్మి వేయడం లీజుకి ఇవ్వడం చేస్తున్నారని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారిని వెనకేసుకొస్తున్నారని దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని భారత రాజ్యాంగాన్ని సైతం అపహాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని మారుస్తామని కేంద్రంలోని బీజేపీ మంత్రులు మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ సవరణ చట్టం అమల్లోకి వస్తే తెలంగాణలో రైతుల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందరి ద్రాక్షగా మారుతుందని, కాబట్టి రైతులను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన రైతాంగానికి సూచించారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, కోర్టులు రాజ్యాంగ యంత్రంగాలని మొత్తం బీజేపీ గుత సంస్థలుగా మార్చేస్తున్నారని, ప్రశ్నించే వారిని జైల్లో వేయడం అరెస్టులు చేయడం చేస్తున్నారని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని సవాలు చేసే స్థితిలో బీజేపీ ఉందని మతం పేరుతో కులం పేరుతో ప్రాంతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి ఎలాగైనా రావాలని బీజేపీ ప్రయత్నాలను రాష్ట్ర జిల్లా రైతాంగం తిప్పి కొట్టాలని దేశంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల పేరుతో దళితులు గిరిజనులు బలహీన వర్గాల భూములను తక్కువ ధరలకు సేకరించి నేటి కూడా చాలామంది రైతులకు పరిహారం ఇవ్వడం లేదు. పునరావాసం సైతం కల్పించకుండా రైతులను ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారు కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని బీఆర్ఎస్ రైతులు ఆదోగతి పాలు కావడానికి ప్రధాన కారణమని ఆయన దుయ్యబట్టారు. బీజేపీని ఓడించి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ఎం.శ్రీనివాసులు జిల్లా రైతాంగానికి పిలిపించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.బాలపీర్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు రాముడు, సీఐటీయూ నాయకులు సలీం, సత్యం, తదితరులు పాల్గొన్నారు,



ఉపాధి చట్టం ఉండాలంటే బీజేపీని ఓడించాలి

- డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్
- ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తూట్లు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

2005లో దేశవ్యాప్త వామపక్షాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టానికి, కేంద్రంలో నేడున్న మోడీ సర్కారు తూట్లు పొడుస్తుందని, నిధులను తగ్గిస్తూ చట్టాన్ని పూర్తిగా ఎత్తేసే కుట్రలు పన్నుతుందని, అందుకే పార్లమెంట్ ఎన్నికలలో కూలీలకు వరం లాంటి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీని ఓడిం చడమే లక్ష్యంగా ప్రజలు కూలీలు రైతులు అన్ని వర్గాల వారు సిద్ధంగా ఉండాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌సీఎస్) జిల్లా అధ్యక్షు లు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు. బుధవారం తాడూరు మండలం అంతారంలో చెరువులు పూడికతీత పనుల్లో ఉన్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారిని ఉద్దేశించి మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం కూలీలకు తమ సొంత గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక బ్రతుకుతెరువు కోసం చిన్న సన్న కారు రైతులు, ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారని ఆవేదన చెందారు. ప్రస్తుతం గ్రామాలలో పేద ప్రజలకు వరంలా ఉన్న ఉపాధి హామీ చట్టం పనులు వామపక్షాల పోరాటా ల ఫలితంగా ఏర్పడినవే అన్నారు. ఉపాధి పనులపై అధికారుల పర్యవేక్షణ లేక, చేసిన పనులకు కేంద్ర నిధు లు సరైన సమయంలో రాక ఇబ్బందు లకు ఇక్కట్లుకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము లు, నాయకులు శంకర్, డీహెచ్‌పీఎస్ నాయకులు రాము, మైసన్న, లక్ష్మయ్య, బంగార య్య, కూలీలు వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య, హనుమంతు, జ్యోతి, అలివేల, సుగుణమ్మ, సునీత, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

డా.మల్లు రవికి పట్టం కట్టాలి

- దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలతో అభివృద్ధి శూన్యం
- ఏఐసీసీ అబ్జర్వర్ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఎం.రమేష్ రెడ్డి



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రాంతానికి సుపరిచితుడైన నాగర్ కర్నూల్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మల్లు రవికి మాదిగల మద్దతు ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఎం.రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ప్రాంతంలో 1991-96లో రెండు పర్యాయాలు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేశాడని, ప్రతి ఒక్కరి మనసును దోచుకున్న మల్లు రవికి సబ్బండ వర్గాలు బ్రహ్మరథం పడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలో 10ఏండ్లు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి ఇచ్చిన ప్రత్యేక హోదాను మరిచి తెలంగాణను ఎడారిగా మార్చిన బీజేపీ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ సమాజం పట్ల కానీ రాజకీయ పరిణితి లేని వ్యక్తి తనకు ఓటు వేసిన వృధా అన్నారు. గతంలో బీఎస్పీలో ఉండి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చాడని బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే పడవ లాంటిదని తెలంగాణ రాష్ట్రంలో ఇక బీఆర్ఎస్ పార్టీ మనుగడ కష్టమేనన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని లేకుండా ప్రజలు డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏనుగుల రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజాపాలన చూసి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆయన జోషించారు. 13 మే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలు నూటికి 100శాతం కాంగ్రెస్కు పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో మాదిగలు పాలుపంచుకుంటారని వారన్నారు. కార్యక్రమంలో మాదిగ మహా కూటమి ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు బొనాసి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 13వ వార్డు కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ పూలే ఫౌండర్, ఉస్మానియా యూనివర్సిటీ నాట్ డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ గాలి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జ్ తైలి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవినీ గెలిపించాలి



నవతెలంగాణ-వంగూరు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం సీపీఐ చారగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేసినట్లు సీపీఐ జిల్లా నాయకులు చిలువేరు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు ఇంటింటికి తిరుగుతూ దేశంలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ వ్యాప్తంగా అయితే గ్యారెంటీలను అమలు చేపిస్తామని కాంగ్రెస్ పాలనలోనే పేదలకు రిజర్వేషన్ అమలు కావడం కానీ అభివృద్ధి పథకాలు అందుతాయని సబ్సిడీల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలక యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, అదేవిధంగా చదువుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్, పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు, వస్తాయన్నారు. అదేవిధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10లక్షలు వర్తింపజేస్తాయన్నారు. అందుకని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండె వెంకటయ్య, చారగొండ మాజీ జడ్పీటీసీ బలరాం, చారగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సీపీఐ మండల కార్యదర్శి అశోక్ గౌడ్, సీపీఐ నాయకులు మద్ది నారాయణ రెడ్డి, కొండలు, పసుల వెంకట్ రెడ్డి, కుమ్మరి జగన్, గుండె శివ, బెల్లే బాలయ్య, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 13న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి బిఎం.సంతోష్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది అందరూ పోలింగ్‌కు ఒకరోజు ముందు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకునే విధంగా సెక్టోరల్ అధికారులు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు సకాలంలో రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి మాక్ పోలింగ్ జరపాలన్నారు. మాక్ పోలింగ్ ప్రక్రియలో ఎక్కడైనా ఈవీఎంలలో సమస్యలు తలెత్తితే సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి ఈసీఐఎల్ ఇంజనీరింగ్ బృందాన్ని సంప్రదించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని 17-సీ డాక్యుమెంట్, పీఓ డైరీ తదితర నివేదికలను



సకాలంలో పంపించే విధంగా సెక్టోరల్ అధికారులు సహకరించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలను సురక్షితంగా నాగర్‌కర్నూల్‌లోని స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరచాలని సూచించారు. జిల్లా ఎస్పీ రితి రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, పోలీసు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, 6గంటల తర్వాత ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదు అని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిర్వర్తించాల్సిన విధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్‌డీఓ నర్సింగరావు, ఆర్డీవో రాంచందర్, సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఊట్కూర్ : తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గౌడ కులస్తులు వివిధ సమస్యల్లో ఉన్నారని, ప్రమాదాలతో కూడుకున్న వృత్తి గౌడ కులస్తులదని, అలాంటి వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. రైతు బీమా ఇచ్చిన విధంగా గౌడలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా భీమా చెల్లించాలని కోరారు. సేఫ్టీమోకులను ప్రభుత్వం ఇవ్వాలని, బడ్జెట్ లో ఐదువేల కోట్లను కేటాయించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో గౌడ సంఘం నేత పల్లె లక్ష్మణరావు గౌడ్,ఆంధ్ర జై గౌడ్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నంగెడ్డ రంగారావు గౌడ్ పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షో కు తరలిన నాయకులు



వెల్దండ : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపే ధ్యేయంగా కల్వకుర్తి పట్టణంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రోడ్ షో కు వెల్దండ మండల నాయకులు తరలి వెళ్లారు. వెల్దండ మండల కేంద్రంలో పాటు మండలంలోని ఆ గ్రామాల నాయకులు తమ తమ వాహనాలలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే రోడ్షోకు తరలివెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని ఆ గ్రామాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించండి : సీపీఐ(ఎం)

నారాయణపేటటౌన్ : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ,దేశ విచ్ఛిన్నకర శక్తి అయిన బీజేపీని , దాని మిత్ర పక్షాలను ఓడించాలని, దేశ రక్షణకు, ప్రజాస్వామ్య సంరక్షణకు కాంగ్రెస్ ను, ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రామ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రామ్ మాట్లాడుతూ పదేండ్ల మోడీపాలనలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని , మైనార్టీల పైన , దళితుల పైన, మహిళలపైన దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరుకున్నదని సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ పదేళ్ల తన పరిపాలనలో కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలను కూడా ఊడబీకారని విమర్శించారు. బ్యాంకులలో లోన్లు తీసుకొని రూ.17 లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తలకు అప్పులు మాఫీ చేశారన్నారు. ఆకలి సూచికలో 111వ స్థానంలో భారత దేశం నిలిచిందని, దేశ జనాభాలో 32 శాతం ప్రజలు పౌష్టికాహారం అందక పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని అన్నారు. దేశ సంపదను బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పు మతోన్మాద విధానాలతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించారు. పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కే.కాశప్ప, నరహరి, నారాయణపేట పట్టణ నాయకులు పోషల్ కృష్ణ , వడ్డే సత్యప్ప, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపిద్దాం : సీపీఐ(ఎం)



నారాయణపేటటౌన్ : ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కరపత్రాలను నారాయణపేట జిల్లా దామర గిద్ద మండల పరిధిలోని దేశాయి పల్లి, ముస్తా పేట గ్రామలలో ఉపాధి హామీ పని ప్రదేశంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. 2014లో పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు, డీజిల్ ,గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటిపై మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పథకం కు నిధులు తగ్గించి నీరుగారుస్తున్నారని అన్నారు. కూలీలకు ఎండాకాలం లో అలవెన్స్ బంద్‌చేశారని గుర్తుచేశారు. కార్పోరేట్ శక్తులకు ఋణాలు మాఫీ చేశారని అన్నారు. మతోన్మాద, అవినీతి బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాజీ సర్పంచు లాలప్ప, గోవిందు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, బొంబాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద ఫాసిస్టు బీజేపీ,
దాని మిత్ర పక్షాలను ఓడించండి

- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్

నారాయణపేటటౌన్ : మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఓడించాలని, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం అని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు అన్నారు. బుధవారం నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో మార్క్స్ వన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కుల గణన చేపట్టలేదన్నారు. 2014లో 65బల్ పెట్రోల్, 52 డీజిల్, 410గా ఉన్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు 110 డీజిల్ 100 గ్యాస్ 1100 చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయ కులు హాజీమలాంగ్, వెంకట్ రాములు, గ్రామ కార్యదర్శి ఎదిరింటి నర్సి ములు, పీర్ మైనోద్దీన్, సుభాష్, ఇస్మాయిల్, అశోక్, హనుమంతు, సరళ, సాబీర్, కేశవులు,సుధాకర్, సాయి, రవి, గులాంరసుల్, బాలప్ప, వెంకటప్ప, ఎల్లప్ప,కాశప్ప, పోర్లనర్సింలు, బాల్రాజ్, ఖాజా,రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీని నీరుగారుస్తున్న..
బీజేపీని గద్దెదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



ఊట్కూర్ : ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న బీజేపీని గద్దె దించాలని, ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీగా గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దజట్రం ఉపాధి కేంద్రం (అవ్వ చెరువు) దగ్గర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 15ఏళ్లుగా పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజల సమస్యలు పరిష్కరించకుండా దేవుడు, మతం పేరుతో మభ్యపెట్టి అధికారాన్ని అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి, విద్య, వైద్యం, అభివృద్ధికి సంబంధించిన పనులేవీ చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. 2014లో అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయం రెండింతలు, పెంచుతానని గత పాలకులు అవినీతికి పాల్పడి స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తీసుకొస్తామని అన్నారు. ప్రగల్భాలు పలికి నేరస్తులను, అవినీతిపరులను అంతా తమ పార్టీలో చేర్చుకొని అవినీతికి పాల్పడ్డ వాళ్లని ఈ రోజు నరేంద్ర మోడీ ప్రభుత్వమే కాపాడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. దేశంలో నూటికి 99 శాతం ప్రజలకు ఈ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనం లేదని, కేవలం ఒక శాతంగా ఉన్న పెట్టుబడిదారులకు మేలు జరిగింది తప్పా 99 శాతం ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేయలేదన్నారు. పేదలకు నిత్యావసర సరుకుల ధరలను పెంచి వాళ్ల ఆదాయాన్ని కొల్లగొట్టి, పెట్టుబడుదారులకు మాత్రం వాళ్ళు కట్టే పన్ను రాయితీ ఇచ్చారన్నారు. గత 65 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ రంగంలో అనేక ఆస్తులు సమకూర్చిన వాటిని తన మిత్రులకు కారుచౌకగా కట్ట బెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద వర్గాలకు రిజర్వేషన్ అమలు కాక సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం కలుగుతున్నదని అన్నారు . నోట్లరద్దు, కరోనా, నల్లధనం, రెండుకోట్ల ఉద్యోగాలు, రైతుల రెండింతల ఆదాయం, ధరల నియంత్రణ, నిరుద్యోగ సమస్య, తదితర అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్పొరేట్లకు రూ.15 లక్షల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేసిన ఈ ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేయడానికి, కనీసం అబద్ధాలు చట్టం చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ప్రజల మధ్య విభేదాలు, మత వైషమ్యాలు, ద్వేషాన్ని సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఇండియా కూటమిలో భాగమైన అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా కార్మిక సంఘం మండల నాయకులు జోగు శంకర్, ఉపాధి కూలీ సంఘం నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం : వెంకటేష్‌గౌడ్

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యం అని కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్ అన్నారు. మక్తల్ నియోజవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. బుధవారం మండలంలోని ఓబ్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనుల పై ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే చేపట్టే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర గౌడ్, గోవర్ధన్ రెడ్డి , అంజప్ప , గోపాల్ గౌడ్ , శివ శంకర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి



ఊరుకొండ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పేదల ప్రభుత్వం కాంగ్రెస్‌కు ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతుబంధు నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్ల గల్లంతు అయిందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు కంచుకోట ఊరుకొండ..
- ద్యాప నిఖిల్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీకి ఊరుకొండ మండలంలో పూర్వ వైభవం తీసుకువస్తానని.. కాంగ్రెస్ కు ఊరుకొండ మండలం కంచుకోట అని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండలంలోని మాదారం ఊరుకొండ పేట గ్రామాలకు చెందిన సీనియర్ బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాదారం తాజా మాజీ ఉప - సర్పంచ్ హుస్సేన్ తో పాటు ఊరుకొండ మండల బీఎస్పీ అధ్యక్షులు ఆంజనేయులు మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఊర్కొండ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి దాత, జననేత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. చేరిన వారిలో తాజా మాజీ ఉప సర్పంచ్ హుస్సేన్, బాల గౌడ్, రాజేశ్వర్ జీ, గోపాల్ శ్రీశైలం, కృష్ణ, కుమార్, హుస్సేన్ వేముల, ఊర్కొండపేట మొుండేళ్ల శ్రీశైలం, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- వంగ అనుష రాజశేఖర్ గౌడ్



కొల్లాపూర్‌రూరల్ : కొల్లాపూర్ మండలంలోని చౌటబెట్ల గ్రామంలో బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ అనుష రాజశేఖర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం : మాజీ సర్పంచ్

వెల్దండ : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని బైరాపూర్ మాజీ సర్పంచ్ దార్ల కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దార్ల కుమార్ మాట్లడుతూ.. అమలు కానీ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథ కాలను అమలు చేశారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిద్దాం : షేక్ సర్వరాజ్



క్రిష్ణా : మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ సర్వరాజ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల మైనారిటీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు కలిసికట్టుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని ఎంపిగా గెలిపించుకుందామని, మన మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుకుం దామని పిలుపునిచ్చారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

మహమ్మదాబాద్ : ఉమ్మడి గండిడ్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమా వేశం పల్లవి ఆడిటోరియంలో గురువారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీక్షపతి తెలిపారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి గండిడ్ మండల బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



వెల్దండ : మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రమేష్‌గౌడ్‌తో పాటు గ్రామస్తులు బుధవారం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ వెంకట్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి , జెడ్పీటీసీ విజితారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లడుతూ.. పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ 50 వేల మెజార్టీ విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ పుట్ట రాంరెడ్డి , వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ , నాయకులు శేఖర్ ,మధు సూదన్ రెడ్డి, నిరంజన్ , యాదగిరి , రవి గౌడ్, కరుణాకర్ రెడ్డి , చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బావాజీపల్లికి కేంద్రమంత్రి రాక

తిమ్మాజిపేట : మండలంలోని బావాజీపల్లి గ్రామానికి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర ప్రచార సమాచార, పాడి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి డాక్టర్ మురుగన్ పాల్గొన్నట్లు మండల అధ్యక్షులు ముద్దం యశ్వంత్ తెలిపారు. స్థానిక ఎంపీ పోతుగంటి రాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి పార్లమెంట్ ప్రభారి అశోక్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ జక్క రఘునందన్‌రెడ్డి పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పిడుగుపాటుకు పాడి ఆవు మృతి..

- లక్ష రూపాయల ఆస్తి నష్టం

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంలో లక్ష రూపాయల విలువ చేస్తే ఓ పాడి ఆవు పిడుగుపాటుకు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన బండి శ్రీశైలం పాడి రైతుకు చెందిన పాడి ఆవు బుధవారం అర్ధరాత్రి కురిసిన గాలివానక పిడుగు పడి మృతి చెందినట్లు బాధిత రైతు అతని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. బాధిత రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



10వరకు పోస్టల్ బ్యాలట్ గడువు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బీ.ఎం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్టు వెల్లడించారు. ఐడీఓసీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని , ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గత వారం రోజులుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - ధరూర్

మల్లురవి ఎన్నిక లాంచనమే ధరూర్ మండల కేంద్రంలోని అనగా మూడు వీధులలో గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీ ఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే సోమవారం జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు. చేతి గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లు రవి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కురువ శ్రీనివాసులు, వెంకటేష్ నాయుడు ,వహీద్, డిఆర్ శ్రీహర్ష, హనుమంతు ,రాములు, సంకట నాగరాజు, దేవన్న, శ్రీనివాస్, సత్తన్న, గోసు గోవిందు, మాసనన్న, బోయ రవి, హమాలి యూనియన్ నాయకులు నర్సింలు దేవదాస్ ,జున్ను రిహాన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామిఆలయంలోని అమావాస్య సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆయనతోపాటు ఆలయ కమిటీ పెద్దలు గ్రామసులు యువకులు తదితరులు పాల్గొన్నారు

మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపిద్దాం : జెడ్పీటీసీ



మదనాపురం: మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటేసి గెలిపిద్దామని జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ తెలిపారు.మండలంలోని అజ్జకోలు గ్రామంలో బుదవారం నాడు ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు చెప్పే కథలను నమ్మి మోసపోవద్దు అన్నారు. అవినీతి ధ్యేయంగా వారు ఆరాటం చెందుతూ ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారం ఉందనే ఎంపీ కావాలని కాంగ్రెస్ అభ్యర్థి తాపత్రయ పడుతున్నట్లు వెల్లడించారు.బిజెపి మతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారన్నారు.ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా కొనసాగుతూ నిరంతరం పార్లమెంటులో ప్రజల కోసం గొంతుక అయ్యి ఎన్నో నిధులతో అభివృద్ధి పనులు చేశారని సూచించారు.అలాంటి ప్రజల మనిషి మన్నెకు కారు గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి మళ్లీ ఎంపీగా గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగూరు విజయేందర్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,నాయకులు ఎద్దుల లక్ష్మన్న,శ్రీనివాసులు,బోయిని శ్రీనివాసులు, బోయిని రాజు,వెంకటన్న, జమీల్,చంద్రయ్య,బాల్ రాజు,గొల్ల పరుష రాములు తదితరులు పాల్గొన్నారు.

వాక్సినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలి

- డాక్టర్ పరిమళ



నవతెలంగాణ - మదనాపురం

పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు అందించే వాక్సిన్ టీకాలు సక్రమంగా జరగాలని డాక్టర్ పరిమళ అన్నారు. బుధవారం మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. సమయానికి గర్భిణీలు మంచి ఆహారం తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటే.. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వెల్లడించారు. పిల్లల ఎదుగుదలకు కావాల్సిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు వారి మార్పులను గమనించాలన్నారు. సబ్ సెంటర్లోని మందులు ప్రజలకు సరిగ్గా అందించాలని, కొరత ఉంటే అధికారులకు తెలపాలన్నారు. రికార్డులలో ఎలాంటి అవకతవకలు జరిగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ మహ్మద్ ఆదిల్, అంగన్వాడీ కార్యకర్త హంసమ్మ ఆశా కార్యకర్తలు శాయాది, సలీమ, భాగ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



ధరూర్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితా తిరుపతయ్య , గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామంలో పాతపాలెం ఆనంద్ గౌడ్, కేటీ దొడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంతబాయ్ శ్రీనివాసులు, కేటీదొడ్డి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎం.పీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కేటీదొడ్డి మండలంలోని చింతలకుంట, యర్సన్ దొడ్డి, సుల్తాన్పురం గ్రామాలలో రాహుల్ గాంధీ చెప్పిన గ్యారంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్థన్, రామకృష్ణ ప్రజాపతి, రాజు, గోవిందు, జంబయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక పరిస్థితి మెరుగవ్వాలంటే బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



దేశ ఆర్థిక పరిస్థితి మెరుగఅవ్వాలంటే బీజేపీ ఓడించాల్సిందేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు, బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ములకలపల్లి తెలుగోని పల్లె లతిపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో గత ప్రభుత్వాలు చేసిన అప్పు ఒక ఎత్తు అయితే కేవలం 10 సంవత్సరాల కాలంలోనే బీజేపీ చేసిన అప్పు ఒకరకమైనటువంటి విమర్శించారు. 50 లక్షల కోట్లన్న భారతదేశ అప్పును గత పది సంవత్సరాల పాలనా కాలంలో రూ.200 లక్షల కోటకు పెంచిన ఘన చరిత్ర కేంద్ర ప్రభుత్వనిదని విమర్శించారు. ఇన్ని లక్షల కోట్లు ఖర్చు చేసిన దేశంలో ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమను స్థాపించక పోవడం మానవ వనరులను పెంపొందించే చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల్లో సంస్థల్లో ఉపాధి అవకాశాలు లేక యువత విలువైన నైపుణ్యాలను కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబానీ, ఆదానీలకు మాత్రం ఈ దేశంలోని సహజ వనరులను అప్పగించడమే గాక రూ.16 లక్షల కోట్ల రుణాలు సైతం మాఫీ చేశారని అన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో కొనుగోలు శక్తి తగ్గిందని , దీంతో సంపద కేంద్రీకరణ జరిగి సమాజంలో ఆదాయ సమానతలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో పరిశ్రమలు స్థాపించకుండా ప్రజలు, కార్మికులు , యువతకు ఉపాధి అవకాశాలు ఏ విధంగా లభిస్తాయని ప్రశ్నించారు. తప్పుడు లెక్కల ద్వారా ఆర్థిక వృద్ధిని పెరిగినట్లు చూపించి ప్రజలను సైతం మోసం చేసే విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు, ఆర్థిక వెనుకబాటుకు కారణమైన బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్‌నరసింహ ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందాం : ఎమ్మెల్యే



ఇటిక్యాల : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు .. బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయుడు ఇటిక్యాల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు 24 గంటలు నాణ్యత మైన కరెంటును అందజేసేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో చేపట్టాక ప్రజలకు సమయానికి కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎప్పుడు కరెంటు పోతుందో వస్తుందో తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని అన్నారు. గ్రామాలలో నీటి సమస్యతో ఇబ్బంది పడేవారు కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 140 రోజులకు ప్రజలకు సరైన నీళ్లు తాగునీరు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తుందని, కాంగ్రెస్ వాటిపై పలు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొస్తే 6 గ్యారెంటీ లను అమలు చేస్తామని, నేటికీ అవి అమలే కాలేదని ఆరోపిం చారు. బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌ని మే 13వ తేదీన ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ టెంపుల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రంగారెడ్డి, మాజీ సర్పంచ్ రవిరెడ్డి, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, కిషోర్, అనంతరెడ్డి, గిడ్డారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,కృష్ణ,జయన్న గౌడ్, దాసు, సుధాకర్, రాముడు,వివిధ మండల స్థాయి నాయ కులు,బిఆర్ఎస్ పార్టీనాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో లోకల్ ఎస్సై, సెక్టోరల్ అధికారి, రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించాలని, అందుకు లోకాల్ ఎస్సై, రూట్ మొబైల్ ఇన్‌చార్జీ, సెక్టోరల్ అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశ హాల్ లో సమావేశమై ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్ లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, మొబైల్ రూట్ ఇంచార్జి లు సంబంధిత రూట్ సెక్టోరల్ అధికారి కంటాక్ట్ మొబైల్ నం తప్పనిసరిగా ఉంచుకోవాలని, కొన్ని రూట్ లలో రెండు పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన గ్రామాలు ఉంటాయని , అట్టి రూట్ లలో ఉన్న సెక్టోరల్ అధికారి తో రెండు పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన ఎస్ఐలు, కాంటాక్ట్‌లో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు సంబంధించి సమస్య తలెత్తితే ఎస్ఐలు నియోజకవర్గం వారీగా ఉన్న పోలీస్ నోడల్ అధికారికి తెలియజేయాలని అన్నారు. ఆయా రూట్ లలో ఉన్న మొబైల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్‌లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికుడకుండా చూసుకోవాలని అన్నారు. వాష్ రూమ్స్ లేని పోలింగ్ కేంద్రాలలో సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయించాలని సూచించారు. ఎండాకాలంను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల ఎక్కువగా ఉండే పోలింగ్ లొకేషన్‌లలో టెంట్లు కూడా ఏర్పాటు చేయించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

చిన్నారులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జన్మదినం, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆహ్వానం మేరకు.. గద్వాల పట్టణ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంట కవిత హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆ తర్వాత బాలసుదన్ లోని అనాథ విద్యార్థినీ, విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథి శ్రీమతి గంటా కవిత మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గడిచిన రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత, నేడు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవకు పునరంకితం కావడం ఎంతో అభినందనీయమని, సర్ హెన్రీ డునాంట్ జన్మదిన సందర్భంగా గద్వాలలోని బాలసదన్ నందు అనాథ పిల్లలతో గడిపి, వారికి పండ్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఇంకా గద్వాల జిల్లాలో పురోగతి చెందాలని, అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక నివేదికను సీనియర్ సివిల్ జడ్జీ తో పాటు అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి సుధారాణి, రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ మోహన్ రావు, జిల్లా శిశు సంరక్షక అధికారి నరసింహ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాల య అధికారిని శ్రీమతి శోభ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని గెలిపిద్దాం

- బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



ధరూరు : జోగులాంబ గద్వాల నియోజక వర్గ ధరూర్ మండల్ లో . బండ్ల చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. ఆ నాడు రాష్ట్రం లో బీఆర్ఎస్ పార్టీని ఎలా అయితే గద్దె ధింపమో అలాగే కేంద్రం లో కూడా బీజేపీ పార్టీని గద్దె దింపాలన్నారు.. పార్లమెంట్ నగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని ధరూర్ కేటి. దొడ్డి. మండలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అందుకు మనం అందరూ ప్రతి గ్రామం లో గడప గడప తిరిగి కేంద్రం కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలపై వివరించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మాజీ జెడ్పి చైర్మెన్ బండారి భాస్కర్ , ధరూర్ మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి. ర్యాలం పాడు నరేందర్ రెడ్డి. దర్శన్ రెడ్డి, జాకీర్, పాతపల్లెం శ్రీనివాసులు, ఆలూరు వెంకట్రములు, ప్రహ్లాద్, ధరూర్ ఉప సర్పంచ్ సవరన్న. వెంకటాపురం తిమ్మారెడ్డి. నాగన్న. దేవన్న. రాంరెడ్డి. రాజారెడ్డి గుడ్డేదొడ్డి నర్సింలు. మరియు ధరూర్,మండల్ కేటి దొడ్డి,మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..



ఆత్మకూరు: పట్టణ , మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో ఏడవ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, నాయకులు రియాజ్ అలీ, కొత్త బోయ శేఖర్ ,సాధిక్, అనిల్ ,శంకర్ ,శివ , ఫిరోజ్, రే చింతల గ్రామంలో లక్ష్మణరావు, కిష్టన్న , కుమ్మరి వెంకటన్న, భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం నియంత్రణకు చర్యలు

- ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి



నవతెలంగాణ - ఆత్మకూరు


మండలంలోని అక్రమ మద్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నవ తెలంగాణతో పలు విషయాలు వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలో మూడు బీర్ షాపులకు అనుమతి ఉన్నదని, అలాగే ఒక బార్ షాప్ కు అనుమతి ఉందని, వాటిలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క పర్మిట్ రూమ్ అనుమతి ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో బెల్టు షాపులకు అనుమతి లేదని, గ్రామాలలో కల్లు అమ్మకాలకు లైసెన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో దృశ్య విస్తృత తనిఖీలు, పర్యటనలు, పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు . ఇదివరకు 104 కేసుల నమోదు చేసి, వాటిలో 19 మంది నీ అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. బెల్లం అమ్మకాలపై నాటుసారా తయారు చేసే అవకాశం ఉన్నందున నియంత్రణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు కొంత మొత్తంలో అమ్మకానికి అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. నాటు సారాకు తయారు చేసే అవకాశం ఉన్నట్లు వాటిని పై కొన్ని నియంత్రణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఆత్మకూర్ : మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోనికి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మూలమల్ల గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, పిన్నంచర్ల మాజీ అధ్యక్షులు మచ్చేందర్ గౌడ్, బాలకృష్ణాపురం మాజీ సర్పంచ్ తుకారం నాయక్, మోట్లంపల్లి మాజీ సర్పంచ్ నాగన్న ,రేచింతల మాజీ ఎంపిటిసి బీసన్న ,దేవరపల్లి మాజీ ఎంపిటిసి సోమాంజి, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వంశీచంద్ రెడ్డి రాక



ఆత్మకూర్ : పట్టణానికి గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి వస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర కళ్ళు గీత సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్, కతేపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. పట్టణ, మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.